క్లుప్తంగా

విద్యార్థులకు భోజన ప్లేట్ల వితరణ



భోజన ప్లేట్లు పంపిణీ

రేగిడి : మండలంలోని లింగాలవలస గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన కెంబూరి శ్రీనివాసరావు, టెంటు బాబూరావునాయుడు మధ్యాహ్నభోజన ప్లేట్లు అందించారు. శనివారం వీటిని పాఠశాల హెచ్ఎం వంజరాపు ఈశ్వరరావు చేతుల మీదుగా అందించారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు సాయంలో భాగంగా రూ.4 వేలు విలువ చేసే వీటిని అందించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎంవీ ప్రసాదరావు, బి.ఎరకయ్య, ఉపాధ్యాయులు మజ్జి పారయ, బొత్స శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహాలు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న సుదర్శనరావు

వంగర: గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తుందని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కన్వీనర్ కరణం సుదర్శనరావు తెలిపారు. మండల పరిధి శ్రీహరిపురం గ్రామంలో హౌసింగ్‌డే నిర్వహించారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు గార శిమ్మినాయుడు, గార విష్ణు, చింతగుంట రామారావు, హౌసింగ్ ఏఈ జి.పైడితల్లి ఉన్నారు.

ఆస్పత్రిలో పెంఛన్ అందజేత



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కృష్ణకు పెంఛన్ అందజేస్తున్న వలంటీర్ పోలమ్మ

రాజాం సిటీ: మండల పరిధి బొద్దాం గ్రామ వలంటీర్ సాముల పోలమ్మ తన ఔదార్యం చాటుకుంది. గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతిపరుడు అయిన అరసవల్లి కృష్ణ అనే పింఛన్ దారుడు అనారోగ్యంతో శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. శనివారం ఆయనకు మొదటి రోజే ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందించడంతో సచివాలయ సిబ్బందితో పాటు గ్రామస్తులు అభినందించారు.

భోజనం ప్లేట్లు, బాటిళ్ల వితరణ



విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, తదితరులు

బాడంగి: వైఎస్సార్‌సీపీ నాయకురాలు, కోడూరు -1 ఎంపీటీసీ మాజీ సభ్యురాలు తెంటు భారతి జ్ఞాపకార్థం ఆమె భర్త తెంటు సత్యంనాయుడు, కుమారులు డాక్టర్ సాయిదత్, సాయిరోహిత్ గ్రామంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లు, వాటర్‌బాటిళ్లు శనివారం వితరణగా అందజేశారు. ఎంపీపీ భోగి గౌరి, ఎంపీపీ సలహాదారు తెంటు మధుసూదనరావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్. మధుసూదనరావు, పంచాయతీ కార్యదర్శి సూర్యారావు, మరిపి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ దుర్గారావు

వంగర: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఎంఈవో వై.దుర్గారావు అన్నారు. మండల పరిధి మగ్గూరు ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, గోరుముద్ద అమలు పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం పి.శ్రీకర్, ఉపాధ్యాయులున్నారు.

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

బొబ్బిలి: అర్హులైన కౌలు రైతులకు రుణార్హత కార్డులు అందజేస్తామని అధికారులు తెలిపారు. మండలంలోని దిబ్బగుడ్డివలసలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పారిశుధ్యం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అలాగే రైతులకు భూ సర్వేపై అవగాహన కల్పించి పలు సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతల రామారావు, కార్యదర్శి ఉడమల వెంకటనాయుడు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష



అంతకాపల్లిలో జగనన్న సురక్ష పరిష్కార పత్రాలు లబ్ధిదారునికి అందిస్తున్న ఎమ్మెల్యే జోగులు

రాజాం: ప్రజా సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కరించే మార్గమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని అంతకాపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న సేవలు సంతృప్తిగా ఉన్నాయని తెలిపారు. ఇంకా ఎటువంటి సాంకేతిక కారణాలు వలన కొన్ని రకాల సర్టిఫికెట్లు మంజూరీ కాకుంటే ఈ సురక్ష కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో సచివాలయ ఉద్యోగులు పరిశీలనలు జరపడంతో పాటు వాటిని పరిష్కరించి అందించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. 11 రకాల సర్టిఫికెట్లను ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అందిస్తుందని తెలిపారు. అంతకాపల్లి పంచాయతీలో 1055 సర్టిఫికెట్లు అందించినట్లు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని, అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పని చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి బి.సుధాకర్, ఎంపీడీఓ బానూరి శంకరరావు, తహసీల్దార్ ఎస్‌కే రాజు, అంతకాపల్లి సర్పంచ్ వాకముల్ల చిన్నంనాయుడు, ఎంపీటీసీ బౌరోతు కాంతారావు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, శాసపు వేణుగోపాలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీనివాసరావు, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే జోగులు

ప్రజలకు మేలు..

బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కోమటిపల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన వారందరికీ ధ్రువపత్రాలు, సేవలు అందుతాయని చెప్పారు. సచివాలయ పరిధిలో 908 మందికి ధ్రువపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ యంత్రాంగం అందించాల్సిన సేవలను కూడా ఓ కార్యక్రమం పెట్టి అమలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకిలి శాంతకుమారి, తహసీల్దార్ డోల రాజేశ్వరరావు, ఈఓపీఆర్‌డీ అల్లు భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ తమ్మిరెడ్డి దామోదరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు వంగపండు శ్రీరాములు, మండల పరిషత్, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జోగులు

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే జోగులు

రాజాం: ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతీ ఇంట్లో ప్రభుత్వ సేవలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. పట్టణంలో హరిజనవీధి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. లబ్ధిదారులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న సమస్యలను అక్కడే ఉన్న మున్సిపాల్టీ అధికారులు దృష్టిలో పెట్టి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం పట్టణ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, కార్యదర్శి శాసపు వేణుగోపాలనాయుడు, అసపు సూర్యం, జేసీబీ శ్రీను, పట్టుశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ బొల్లా లలితాకుమారి, మహిళా నాయకులు రమ్య, సుశీల, యందవ చినబాబు, సచివాలయ కన్వీనర్ సింబాల రాము, కె.సతీష్, యందవ అప్పన్న, తోలేటి రాజు మాష్టర్, అల్లెన జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణరావుతో పాటు మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై తస్మాత్...



ఆదర్శనగర్ అర్బన్ పీహెచ్‌సీ నూతన భవనాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ

రాజాం సిటీ: సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ భాస్కరరావు సూచించారు. స్థానిక ఆదర్శనగర్ అర్బన్ పీహెచ్‌సీని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించిన అనంతరం సిబ్బంది అందిస్తున్న సేవలపై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మాణంలో ఉన్న పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ పీహెచ్‌సీలకు రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరికరాలను సమకూర్చి సేవలు అందిస్తుందన్నారు. వీటన్నింటినీ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక వైద్యులదేనని అన్నారు. అవసరమైన చర్యలు తీసుకోవడంతోపాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వైద్యులు వెంకటేష్, రోషనారాబేగం, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

పని చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండి..

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: పేదల సంక్షేమమే లక్ష్యంగా మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరలా ఆదరించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నాయకులకు హారతులు పట్టి ఆహ్వానించారు. ఎమెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ పాలనపై ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నావడ్డీ, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన, వైఎస్సార్ రైతుభరోసా, తదితర పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూరిదీ, లేనిదీ ఆరా తీశారు. అర్హతలుండి పథకాలు అందకపోతే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సమస్యలు కూడా గ్రామస్థాయిలోనే పరిష్కారం అవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి, బొబ్బిలి మండల ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎన్ రాయులు, జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ కిల్ల చంద్రశేఖర్, కటికి చిన్నారావు, దర్రు పైడిరాజు, కటికి శ్రీనివాసరావు, కనిమెరక అప్పారావు, తదిరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' శిబిరం తనిఖీ



తెర్లాం-1 సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని తనిఖీ చేస్తున్న డీఎల్‌డీఓలు లక్ష్మణరావు, రవీంద్ర

తెర్లాం: మండలంలోని తెర్లాం-1, టికటపేట గ్రామ సచివాలయాల్లో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలను చీపురుపల్లి డీఎల్‌డీఓ, మండల ప్రత్యేకాధికారి వి.లక్ష్మణరావు, ఉపాధి హామీ పథకం ఏపీడీ ఎస్.రవీంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు 11 రకాల సిటిజన్ సర్వీసులకు సంబంధించి ఎంతమంది రైతులు, విద్యార్థులు, ప్రజలు తమ పేర్లు నమోదు చేసుకున్నారని డిజిటల్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మెరుగైన సేవలు అందిందాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, తహసీల్దార్ డి.రత్నకుమార్, ఈఓపీఆర్‌డీ రాంబాబు, హెచ్‌డీటీ భాస్కరరావు, ఏఓ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు

రేగిడి: మండలంలోని పనసలవలస, చాటాయివలస, వన్నలి తదితర గ్రామాల్లో శనివారం తాగునీటి బోర్లకు మరమ్మతులు జరిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు వీటిని మెకానిక్‌లతో బాగు చేయించారు. తాగునీటి ఇబ్బందులు ఉన్న గ్రామాల్లో ఆయా పంచాయతీల సర్పంచ్‌ల పర్యవేక్షణలో బోర్లు బాగు చేసినట్లు వెల్లడించారు. పనసలవలసలో మూడు బోర్లను సర్పంచ్ గేదెల గోవిందరావు, జేఈ శ్రీరత్‌లు కొత్త విడిభాగాలు వేసి బోర్లు బాగు చేయించారు.

ముమ్మరంగా భూముల రీసర్వే

వంగర: మండలంలోని వివిధ గ్రామాల్లో భూముల రీసర్వే ముమ్మరంగా జరుగుతోంది. మగ్గూరు, వంగర, ఎం.సీతారాంపురం తదితర గ్రామాల్లో గ్రామ సర్వేయర్లు బృందాలుగా ఏర్పడి డ్రోన్లు సహాయంతో సర్వే చేపడుతున్నారు. రైతుల సమక్షంలోనే ఈ ప్రక్రియ జరుగుతోంది. పలు గ్రామాల రికార్డులను ఇప్పటికే రెవెన్యూ అధికారులు కంప్యూటరీకరించారు.

పెన్షన్ల పంపిణీ..



తెర్లాం: మండల కేంద్రంలో కన్నమ్మకు వృద్ధాప్య పింఛన్ డబ్బులు ఇచ్చేందుకు బయోమెట్రిక్ వేయిస్తున్న వలంటీర్ వి. గౌరీశ్వరి

ప్రతి నెలా మొదటి తేదీన పంపిణీ చేసే సామాజిక పింఛన్లను వలంటీర్లు శనివారం ఉదయం పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వేలిముద్రలు సేకరించి పింఛన్ల నగదు పంపిణీ చేశారు. తెల్లవారుజామునే పింఛన్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారుల మోములో ఆనందం వెల్లివిరిసింది.

– తెర్లాం/రామభద్రపురం

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వం



వాసుదేవపట్నంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న జెడ్పీ వైస్ ఛైర్మన్ జగన్మోహనరావు

సంతకవిటి: ప్రతీ సంక్షేమ పథకం ప్రభుత్వం ప్రజలను కేంద్రంగా చేసుకుని అమలు చేస్తుందని జెడ్పీ వైస్ ఛైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు అన్నారు. మండలంలో వాసుదేవపట్నం గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు ఈ కార్యక్రమంలో భాగంగా పలు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అంకితభావంతో ప్రజల కోసం పని చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పప్పల గణపతి, మాజీ వైస్ ఎంపీపీ గంగ్రేటి కేసరి, ఎంపీడీఓ జీవీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు మండలంలో బొద్దూరు గ్రామంలో పెద్ద ఎత్తున జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి కె.పద్మలతతో పాటు తహసీల్దార్ ఎ.సులోచనారాణి, సర్పంచ్ గేదెల బాబూరావునాయుడు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి రూ.2.56 కోట్లు మంజూరు



గోవిందపురం రహదారి పరిశీలిస్తున్న పీఐయూ డీఈఈ తదితరులు

సంతకవిటి: మండలంలోని మందరాడ గ్రామం నుంచి గోవిందపురం గ్రామం వరకూ బీటీ రహదారి నిర్మాణానికి పీఐయూ శాఖ ద్వారా రూ.2.56 కోట్లు మంజూరయ్యాయని పీఐయూ డీఈఈ కన్యాకుమారి వెల్లడించారు. శనివారం సంబంధిత రోడ్డును పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మూడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణంతో ఎనిమిది గ్రామాల మధ్య రహదారి సౌలభ్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మండల జేసీఎస్ కన్వీనర్ రాగోలు రమేష్‌నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీచరణ్, పీఐయూ జేఈ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ సభ్యుల ఔదార్యం



రైతులకు ఎరువులు అందజేస్తున్న వాసవీక్లబ్ మన రాజాం-సారథి సభ్యులు

రాజాం సిటీ: స్థానిక వాసవీక్లబ్ మన రాజాం - సారథి సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. శనివారం డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎరువులు పంపిణీ చేపట్టారు. నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి నెలకు సరిపడ సరుకులతో పాటు రిటైర్డ్ జవాన్ కుటుంబ సభ్యులకు సత్కరించారు. అనాథ వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు చెవిటి మూగ పాఠశాలలో సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు కె.విశ్వనాథం, కె.ముత్యాలయ్యలు మాట్లాడుతూ వాసవీక్లబ్ సేవలు మరింత విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో మరింత లబ్ధి..



రామభద్రపురం: రొంపల్లిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి



బాడంగి: కోడూరులో అర్హులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ గౌరి, తదితరులు



తెర్లాం: ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి



బొబ్బిలి: ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మీ వేణుగోపాలనాయుడు, తదితరులు



రేగిడి: ధ్రువపత్రాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ, తదితరులు



వంగర: అరసాడలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు

అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో శనివారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజావసరాలను గుర్తించడంతో పాటు వారికి అవసరమైన ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఇళ్లకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుండడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

– బొబ్బిలి/రాజాం నెట్‌వర్క్

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే శంబంగి



ఆర్‌బీకే భవన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి, తదితరులు

బొబ్బిలి: వైఎస్సార్‌సీపీ హయాంలోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చిత్రకోట బొడ్డవలసలో రూ. 22 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ. 18 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్‌బీకే ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్లు చెప్పారు. గత టీడీపీ పాలనలో లాఠీచార్జీలు, ధర్నాలు లేకుండా విత్తనాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. మండల కేంద్రాల్లో పడిగాపులు కాస్తే విత్తనాలు, ఎరువులు దొరకని పరిస్థితి గతంలో ఉంటే.. నేడు గ్రామాల్లోనే ఇంటి వద్దనే అన్ని అందుబాటులో దొరుకుతున్నాయని చెప్పారు. అలాగే వెల్‌నెస్ సెంటర్ల ద్వారా అన్ని రకాల పరీక్షలు, చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులకు ఎరువుల పంపిణీ..

నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను ఎమ్మెల్యే శంబంగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.డి శ్యామ్‌సుందర్, ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, పీఆర్ డీఈఈ సీహెచ్‌వీ అప్పారావు, జెడ్పీటీసీ సభ్యురాలు సంకిలి శాంతకుమారి, ప్రజాప్రతినిధులు పి. వేలంగిణి, కునుకు రమాదేవి, నాయకులు సొంగలి రామకృష్ణ, తేలు గోపాలం, త్రినాథ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ తమ్మిరెడ్డి దామోదరరావు, డాక్టర్ జ్యోతి, మండల పరిషత్, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గడప గడపకు.. @ 160 రోజులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. నియోజకవర్గంలో 62 సచివాలయాల పరిధిలో 160 రోజులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీంతో మండల కేంద్రంలో శనివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ నాలుగేళ్లలో నియోజకవర్గంలో 256.71 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో బొబ్బిలి ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, కటికి చిన్నారావు, దర్రు పైడిరాజు, కనిమెరక అప్పారావు, నాగిరెడ్డి కామేశ్వరరావు, కటికి శ్రీనివాసరావు, గుల్లిపల్లి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

– రామభద్రపురం